
https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 7
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
బుధవారం / నవంబర్ 16 / 2022
https://vijayamdaily.com









# కొత్త మేడేపల్లె.. వెలిగేదెప్పుడు...?

- వైద్య ఆరోగ్యశాఖ నిద్రమత్తులో ఉందా? కోమాలో ఉందా?: - సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- గిరిజన బాలిక సుక్కి మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి
- శవాన్ని తీసుకు వెళ్లడానికి అంబులెన్స్ ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకోవాలి
- కొత్త మేడిపల్లి గ్రామాన్ని ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సందర్శించాలి
- గిరిజనగూడెం గ్రామ సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావిస్తా
- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తున్నాం అని గొప్పలు చెప్పారు.. రోడ్లతో ఊర్లన్ని చుట్టేస్తున్నామని సంకలు గుద్దుతున్నారు.. అన్ని గ్రామాలను అభివద్ది చేశామంటున్నారు.. మరీ కొత్తమేడేపల్లి సంగతేంటి..? నేటి స్పీడ్ యుగంలో కూడా, కంప్యూటర్ పరిజ్ఞానం పరుగులెత్తుతున్న సందర్భంలో కూడా కొత్తమేడేపల్లి చికటి పల్లేగా పిలవాల్సి రావడం అభివద్ది జరిగినట్లా..? వెనబడినట్లా..? అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. వందల సంఖ్యలో అమాయక గిరిజన బిడ్డలు, అదివాసి బిడ్డలు చికట్లో మగ్గుతుంటే వెలుగులు ఇవ్వలేని ప్రభుత్వం తెలంగాణకు అవసరమా.?అని దుయ్యబట్టారు. చిన్నారుల ప్రాణాలు పోతుంటే రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ నిద్రమత్తులో ఉందా? కోమాలో ఉందా? అర్థం కావడం లేదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు.

**(ఖమ్మంప్రతినిధి, ఏన్కూర్-విజయంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం, ఏన్కూరు మండలం, కొత్తమేడేపల్లి గ్రామానికి చెందిన గిరిజన బాలిక సుక్కికి (3) సకాలంలో సరైన వైద్యం అందకపోవడంతో పాటు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన తర్వాత శవాన్ని తీసుకు వెళ్లడానికి అంబులెన్స్ ఇవ్వకపోవడంతో ఆమె తండ్రి మల్లయ్య మోటార్ సైకిల్‌పై కూతురు శవాన్ని ఖమ్మం నుంచి కొత్తమేడేపల్లి గ్రామానికి తీసుకువచ్చిన ఉదంతంపై పత్రికల్లో వచ్చిన కథనాలపై సీఎల్పీ

- మిగతా 2లో




## ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో మరోసారి కేసుల కలకలం

- ప్రముఖులపై చీటింగ్ కేసు నమోదు..?
- త్రీటౌన్ పోలీసులపై కోర్టుదిక్కారణ కేసు..?

**(ఖమ్మం-విజయంన్యూస్):** ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సహా పలువురు ప్రముఖులపై చీటింగ్ కేసు నమోదైనట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఇటీవలే కొత్తగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఎన్నికైన చిన్ని కృష్ణారావు, గౌరవ అధ్యక్షుడు అధ్యక్షుడు మేళ్లచెర్వు వెంకటేశ్వర్ రావు, మాజీ ప్రధాన కార్యదర్శి గొడవర్తి శ్రీనివాసరావు, టీఆర్ఎస్ నాయకుడు కమర్తపు మురళి సహా మరికొందరు వ్యాపార ప్రముఖులపై త్రీ టౌన్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేసినట్లు సమాచారం.

- మిగతా 2లో



## పదికి పదే లక్ష్యంగా పనిచేద్దాం

- ఖమ్మం జిల్లాలో భారీ చేరికలు తప్పవు
- ఐక్యంగా ముందుకు సాగాలి
- ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా, పదికి పది స్థానాలను కైవసం చేసుకునే విధంగా టీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు ముందుకు సాగాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. టీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసిఆర్ మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో

- మిగతా 2లో




## విద్యార్థుల విద్యాప్రమాణాలు పెంచాలి

- తొలిమెట్టు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మంప్రతినిధి, నవంబర్ 15(విజయంన్యూస్):** విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో విద్యాధికారులు, తొలి మెట్టు నోడల్ అధికారులతో తొలి మెట్టు కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలతో పాటు తరగతికి సంబంధించిన అభ్యాసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 44,486 మంది విద్యార్థులు ఉన్నట్లు

- మిగతా 2లో

### ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో

# మరోసారి కేసుల కలకలం

ని(మొదటి పేజీ తరువాయి)

రూ. కోట్ల విలువైన ఆస్తులు సూడో సంస్థ పేరున రికార్డులు సృష్టించినట్లు కోర్టులో కొంత మంది ఫిర్యాదు చేయగా, ఇటీవలే ఛాంబర్ ప్రముఖులపై ఐపీసీ 420 సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదుకు కోర్టు ఆదేశించింది. కేసు నమోదు చేసి విచారణ జరపాలని ఈనెల 2న త్రీ టౌన్ పోలీసులను ఖమ్మం ప్రిన్సిపల్ మూడో అదనపు కోర్టు జడ్జి కుమారి పూజిత ఆదేశించారు. దీంతో పలు మీడియాల్లో, సోషల్ మీడియాలో కథనాలు రావడంతో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులందరు మీడియా సమావేశం నిర్వహించి ఖండించారు. కోర్టులో కేసు పెట్టిన వారికి అసలు ఛాంబర్ ఆఫ్ కామర్స్ పై మాట్లాడే హక్కులేదని, వారు ఎప్పుడో రాజీనామా చేసి వెళ్లిపోయారని తెలిపారు. కోర్టులో కేసు వేసి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ను బద్నాం చేస్తున్న వ్యక్తులపై రూ.100 కోట్లకు పరవునష్టదావా వేస్తామని మీడియా సమక్షంలో ప్రకటించారు. ఆ తరువాత ఏం జరిగిందో తెలియదు కానీ సోమవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు పోలీసులు జలక్ ఇచ్చినట్లే తెలుస్తోంది. చాలా రోజుల తరువాత ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, మాజీ ప్రధాన కార్యదర్శి, కార్పోరేటర్ సభ్యులపై త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. దీనిపై ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

**ఖమ్మంలో ఓ సీఐపై కోర్టు ధిక్కరణ ఫిర్యాదు..?**

ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆస్తుల వివాదంలో కోర్టు ఆదేశాన్ని ధిక్కరించినట్లు వ్యాపారి వెగ్గళం శ్రీనివాసరావు మరోసారి కోర్టుకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఈనెల 2న ఖమ్మం కోర్టు ఆదేశాన్ని వెంటనే అమలు జరపకుండా, విలువైన సాక్ష్యాన్ని సరైన సమయంలో స్వాధీనం చేసుకోలేదన, అందుకే తక్షణమే చర్యలు తీసుకోవాలని వెగ్గళం శ్రీనివాసరావు కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. తద్వారా కేసు నమోదు జాప్యం చేస్తూ, నిందితులకు సాయం చేసినట్లు ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం అందుతోంది. క్లయింట్ తరపున ఫిర్యాదు దాఖలు చేసిన ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ కోర్టులో వాధనలు చేస్తున్నారు. అయితే ఫిర్యాదును స్వీకరించిన కోర్టు పోలీసులను హెచ్చరించినట్లు సమాచారం. కాగా ఆ కేసుపై పలు పైళ్లను పరిశీలనకు ఈనెల 18న వాయిదా వేసినట్లు సమాచారం. అయితే కోర్టు ధిక్కరణ ఫిర్యాదు నేపథ్యంలోనే ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రముఖులపై ఎఫ్ఐఆర్ నమోదు కావడం గమనార్హం. చూద్దాం ముమ్ముందు ఎలాంటి పరిణామాలు జరుగుతాయో..?

# పదికి పదే లక్ష్యంగా పనిచేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ భేటీ సమావేశమై భవిష్యత్ కార్యాచరణ పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సమావేశం అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ భేటి అయ్యారు. టీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పాలనకు ఆకర్షితులై సీఎం కేసిఆర్ నాయకత్వాన్ని బలపరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అతి త్వరలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇతర పార్టీలు నుంచి టీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు భారీగా ఉంటాయని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు.

ప్రజలకు, పార్టీ శ్రేణులకు నేతలందరూ నిత్యం అందుబాటులో ఉండాలని, పార్టీ గెలుపే లక్ష్యంగా ఓటర్లను చైతన్య పరచాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై చేయాలని ఈ సందర్భంగా నేతలను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచించారు. ప్రతి ఒక్కరు ప్రజల్లో ఉండాలని, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని, వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలైన పథకాల గురించి ప్రజలకు అవగాహణ కల్పించాలని అదేశించారు. పార్టీ తరుపున ప్రజలకు ఏలాంటి పథకాలను అందిస్తోందో ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని, అభివద్ధికి సంబంధించిన వర్కులకు తక్షణమే శంకుస్థపానలు చేయాలని, పనులు కావాల్సి ఉంటే సీఎంకు లేఖ ద్వారా వివరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన అభివద్ధి, సంక్షేమ పలాలను అందించాలని సూచించారు. పార్టీలోకి వచ్చే వారిని ఆహ్వానించాలని అన్నారు. మరో ఏడాది సమయం ఉన్నందున ప్రజల్లోకి వెళ్లి వారితోనే ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ, పార్లమెంటరీ పార్టీ నేత నామ నాగేశ్వరరావు, జిల్లా పార్టీ ఇంచార్జ్ నూకల నరేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, రాములు నాయక్, కందాళ ఉపేందర్ రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాతామధుసూదన్, రాజ్యసభ సభ్యులు గాయత్రి రవి, భద్రాచలం ఇంచార్జ్ తెల్లం వెంకట్రావ్ హాజరైయ్యారు.

# విద్యార్థుల విద్యాప్రమాణాలు పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో 84 మంది మండల రిసోర్స్ పర్సనకు, మండల స్థాయిలో, 2,293 మంది ఉపాధ్యాయులకు తొలి మెట్టు కార్యక్రమ అమలుపై శిక్షణ ఇచ్చినట్లు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయు



లకు కార్యక్రమ అమలు పర్యవేక్షణకు అవగాహన కల్పించినట్లు ఆయన అన్నారు. ప్రాథమిక స్థాయి పిల్లలు, అక్షరాలను గుర్తించడం, పదాలు చదవడం, బేసిక్ మ్యాప్స్ పై పట్టు సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక పిల్లవాడు చక్కగా చదువుకోవాలి, రాయాలి అదేవిధంగా బేసిక్ మ్యాప్స్ తెలిసేలా ఈ కార్యక్రమ కార్యాచరణ చేయాలన్నారు. చదువులో వెనుకబడి ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రాథమిక అభ్యసన వైపు తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. స్వల్పకాలిక లక్ష్యాలను ఏర్పరచుకొని వందశాతం సాధనకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, సిఎంఓ రాజశేఖర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ, ఏఎంఓ రవికుమార్, మండల విద్యాధికారులు, తొలి మెట్టు నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తమేడేపల్లెకు వెలిగేదెప్పుడు..?

(మొదటి పేజీ తరువాయి)

నేత భట్టి విక్రమార్క స్పందించారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కొత్త మేడేపల్లి గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి తల్లిదండ్రులను ఓదార్చారు. సంఘటన సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ స్థితిగతులు, గ్రామ భూ భౌగోళిక పరిస్థితులను ఆయన పరిశీలించారు. సుక్కి మరణానికి సంబంధించిన వివరాలను ఆమె తండ్రి మల్లయ్యను అడిగి తెలుసుకున్నారు. తన కుమార్తెకు జ్వరం రావడంతో ఈనెల 4వ తేదీన ఫిడ్స్ వచ్చాయని వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా రాకపోవడంతో మోటార్ సైకిల్ పై ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లామని చెప్పారు. అప్పటికే ఆరోగ్య పరిస్థితి విషమించిందని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళమని వైద్యులు రెఫర్ చేశారని చెప్పారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడానికి అంబులెన్స్‌కు ఫోన్ చేయగా రాలేదన్నారు. ప్రభుత్వ వైద్యులను బ్రతిమిలాడిన అంబులెన్స్‌ను పిలిపించలేదని మల్లయ్య విలపిస్తూ వెల్లడించారు. ఆర్టీసీ బస్సులో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా ఆస్పత్రి వైద్యులు వెను వెంటనే అడ్మిషన్ చేసుకోకుండా జాప్యం చేశారని, చాలా సమయం తర్వాత అడ్మిట్ చేసుకున్నప్పటికీ చికిత్స పొందుతూ 5వ తేదీన తెల్లవారుజామున తన కుమార్తె మరణించిందని మల్లయ్య విలపిస్తూ ఆనాడు జరిగిన పరిస్థితి గురించి భట్టి విక్రమార్కకి వివరించారు. తన కుమార్తె శవాన్ని గ్రామానికి తీసుకెళ్లడానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కాళ్ళపై పడి బ్రతిమిలాడిన అక్కడ ఉన్న వైద్యులు, అధికారులు ఎవరు స్పందించలేదని తెలిపారు. ప్రైవేట్ అంబులెన్స్ ను అడగ్గా 5వేల రూపాయలు అడిగారని అంత ఇచ్చే స్తోమత లేకపోవడంతో తన దగ్గర ఉన్న బస్సు చార్జీలతో ఏన్కూరు శివారు దగ్గరికి వచ్చి జరిగిన పరిస్థితి గురించి తన గ్రామ పెద్దకు వివరించగా ఆయన దయతలిచి గ్రామానికి చెందిన ఒక యువకుడిని మోటార్ సైకిల్ ఇచ్చి పంపించాడని చెప్పుకొచ్చారు. మోటార్ సైకిల్ పైన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి తన గ్రామం వరకు తన కుమార్తె శవాన్ని తీసుకువెళ్లామని గుండెలు బాదుకుంటూ చెప్ప



డంతో భట్టి విక్రమార్క భావోద్వేగానికి గురయ్యారు. కంట కన్నీరు వచ్చినట్లైంది.

ఆ తర్వాత గ్రామంలో మూతపడి ఉన్న బాల వెలుగు విద్యాలయం, గ్రామ రహదారి, విద్యుత్తు సమస్యలు, మౌలిక సమస్యలను ఆయన పరిశీలించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. వైద్య అధికారుల నిర్లక్ష్యం వల్ల గిరిజన బాలిక మృతి చెందడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. బాలికను ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వచ్చిన క్రమంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లడానికి అంబులెన్స్ రాకపోవడం విచారకరమని పేర్కొన్నారు. అదేవిధంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో బాలిక మృతి చెందిన తర్వాత శవాన్ని ఇంటికి తీసుకు వెళ్లడానికి అక్కడి అధికారులు వైద్యులు అంబులెన్స్ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శించడం దుర్మార్గమన్నారు. తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో సరైన వైద్యం అందక గిరిజన బాలిక మృతి చెంది పది రోజులు గడుస్తున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. సరైన సమయంలో వైద్యం అందించని దుస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉండటం సిగ్గుచేటు అన్నారు. వైద్యం అందక ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు పిట్టల్లా రాలిపోతుంటే రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ కోమాలో ఉందా? నిద్రమత్తులో ఉందా? అర్థం కావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన బాలిక సుక్కీ మృతి పై ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు వెంటనే స్పందించి కొత్త మేడేపల్లి గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. గుత్తి కోయలు నివసిస్తున్న గిరిజన గ్రామాల్లో సరైన వైద్యం అందేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీలుగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి తక్షణమే గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్న స్థితిగతులు తెలుసుకొని విద్య, వైద్యం, రహదారి, మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వానికి తగిన నివేదికలు పంపించి చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త మేడేపల్లి గిరిజన బాలిక మృతి చెందిన ఘటనలో వైద్య అధికారులు నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యం గురించి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తానని వెల్లడించారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారుల వైఫల్యం వల్లే గ్రామంలో బాల వెలుగు పాఠశాల మూత పడిందని దీనిని వెంటనే పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రాందాస్ నాయక్, బాలాజీ నాయక్ తదితరులు ఉన్నారు.

Vijayam TV

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున్న మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు

ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టివి తెలుగు న్యూస్ చానల్





## చింతకానిలో పర్యటించిన

# మాజీ ఎంపీ పొంగులేటి

**చింతకాని,నవంబర్ 15(విజయం న్యూస్):** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం చింతకాని మండలంలో పర్యటించారు.



పర్యటనలో భాగంగా బస్వాపురంలో జరిగిన అయ్యప్ప స్వాముల పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామకృష్ణాపురంలో చట్టు రామారావు కుమార్తె నీతిక పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. అదే విధంగా పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కన్నెబోయిన సీతారామయ్య, మండల రైతుబంధు కన్వీనర్ కిలారు మనోహర్, నారపోగు వెంకటేశ్వర్లు, కన్నెబోయిన కుటుంబరావు, శెట్టి మోహన్ రావు, గుడిపాటి నర్సింహారావు, చంటి, పిన్నెల్లి శ్రీనివాస్, తమ్మారపు బ్రహ్మయ్య, షేక్ సిలార్ సాహెబ్, ఆర్.మోహన్ రావు, పెద్ద వెంకటరెడ్డి, ఎస్.నాగేశ్వరరావు, ఎస్ కై మదార్, కన్నెబోయిన విజయమ్మ, ఆలస్యం నాగయ్య, బొడ్డు వెంకటరామయ్య, జె. వెంకటేశ్వర్లు, జె. వీరబాబు, సతీష్, మందడపు శ్రీను, కొల్లి ఉపేందర్, కొల్లి వెంకయ్య, గద్దం శ్రీను తదితరులు ఉన్నారు.

**ఖమ్మం రూరల్‌లో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి**

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఖమ్మంరూరల్ మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా దానవాయిగూడెం, సాయిగణేష్ నగర్, సత్యనారాయణపురం, బారుగూడెం తదితర గ్రామాలను సందర్శించారు. దానవాయిగూడెంలో తిగుళ్ల జంగయ్య చనిపోయినందున వారి కుటుంబాన్ని పరామర్శించారు. సాయిగణేష్ నగర్ లో కుందూరు వనజరెడ్డి చనిపోయినందున వారి కుటుంబాన్ని పరామర్శించారు. సత్యనారాయణపురంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన మేడిద ఉపేంద్రమ్మను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బారుగూడెంలో గుద్దేటి పుల్లయ్య, ఎస్.కె.హసీనబేగం, ఎన్నెబోయిన వెంకటేశ్వర్లు కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు. పలు



ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.

ఈ పర్యటనలో పొంగులేటి వెంట తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసుమధు, మండల నాయకులు అజ్మీరా అశోక్ నాయక్, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మెండె వెంకటేష్ యాదవ్, ఏనుగు వెంకటరెడ్డి, సురగాని ఉపేందర్, గునికంటి రమేష్, బట్టపోతుల సతీష్, బట్టపోతుల కిరణ్ తదితరులు ఉన్నారు.



## రేగాని మర్యాదపూర్వకంగా కలిసిన పినపాక నియోజకవర్గ

## బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు

**బూర్గంపహాడ్, నవంబర్ 15(విజయం న్యూస్):** హైదరాబాద్ ప్రగతి భవన్ లో తెలంగాణ రాష్ట్ర కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ని మర్యాదపూర్వకంగా కలిసిన మణుగూరు జడ్పీటీసీ పోశం నరసింహారావు, బూర్గంపాడు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత , మణుగూరు మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యం బాబు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రామ కొండారెడ్డి,వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తో పార్టీ నాయకులు ప్రత్యేక సమావేశమై అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను గురించి తదితర అంశాల మీద సుదీర్ఘంగా చర్చించడం జరిగినదని వారు తెలియజేశారు పినపాక నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కోట్లాది రూపాయల నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేపించి అభివృద్ధి చేస్తానని మరియు ఇప్పటికే ఏజెన్సీ గ్రామాలలోని మారుమూల గ్రామాలకు సైతం రహదారుల నిర్మాణం సంబంధించి పనులు జరుగుతున్నాయని, అదేవిధంగా చెక్ డ్యామ్ లు, కల్వర్టులు,బ్రిడ్జిలు,రోడ్లు లు, సంబంధించి నిధులు కూడా మంజూరు అవుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, నాయకులకు వారు తెలియజేసారని వారు తెలిపారు.

## సీఐటీయూ జిల్లా మహా సభలు

# జయప్రదం చేయండి

**బూర్గంపహాడ్, నవంబర్ 15(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో నవంబర్ 16,17 తేదీల్లో జరుగనున్న మహా సభల సందర్భంగా 16వ తారీకునా బహిరంగ సభ ఉదయం 10 గంటలకు ఉంటుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులు అందరూ రావాలని చెప్పారు. బూర్గంపాడు మండలంలో ప్రజా సంఘాల కార్మికులందరూ పాలు కోవాలని భవననిర్మాణ కార్మికులు అంగన్వాడి ఆశా వర్కర్ మధ్యాహ్నం భోజనం వర్కర్లు ఆటో కార్మికులు



హమాలీ కార్మికులు గ్రామ దీపికలు ప్లాంటేషన్ కార్మికులు ఐటిసి కాంట్రాక్ట్ కార్మికులు ఇతర ప్రజా సంఘాల కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని ఈ బహిరంగ సభకి జిల్లా రాష్ట్ర జాతీయ నాయకులు పాల్గొంటున్నారని తప్పనిసరిగా అందరూ సకాలంలో హాజరుకావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యాకోబు, సురేష్, చారి, కోడు యాకోబు, పద్మ, రోశమ్మ ,వెంకటమ్మ, బత్తుల నాగేశ్వరావు, పూరెల్ల ధమంతి, రాధా, నాగమణి, లక్ష్మి , పొన్నం అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వానికి కొమ్ముకాయకుండా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు, నేర్పు కలిగి, అవినీతి ఆరోపణలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
ఆసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధువులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్ధంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365

### వ్యవసాయ పనిముట్లు, సోలార్ లైట్లు

# పంపిణీ చేసిన డీఎస్పీ రాఘవేందర్ రావు

**అశ్వాపురం, నవంబర్ 15(విజయం న్యూస్):** అశ్వాపురం మండలలోని మల్లెల మడుగు గ్రామపంచాయతీ పరిధిలోగల రేగా కాలనీ వాసులకు 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ సహకారంతో ఏర్పాటు చేసిన వ్యవసాయ




పనిముట్లు, సోలార్ లైట్లను మణుగూరు డీఎస్పీ రాఘవేందర్ రావు బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ ధార్ తో కలసి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాఘవేందర్ రావు మాట్లాడుతూ... ఆదివాసి బిడ్డలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నందున వారి వ్యవసాయ అవసరాలను తీర్చడానికి సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ముందుకు వచ్చి వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడాన్ని ప్రశంసించారు. కరెంటు సౌకర్యం లేక చిమ్మ చీకట్లో అవస్థలు పడుతున్న ఆదివాసి గ్రామంలో సోలార్ లైట్లు ఏర్పాటు చేసినందుకు బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ ధార్ ను, వారి బృందాన్ని అభినందించారు. ఆదివాసీ ప్రజలు సంఘంలో గౌరవ మర్యాదలతో జీవించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి ఆశ్రయం ఇవ్వవద్దని ఎలాంటి అవసరమైనా స్థానిక పోలీసు వారిని సంప్రదించి తగిన సహాయ సహకారాలు పొందాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి ఆశ్రయమిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఉన్నత విద్య అభ్యసించి పేదరికాన్ని జయించాలని వారికి పిలుపు నిచ్చారు.

ఈకార్యక్రమంలో స్థానిక సీఐ చెన్నూరి శ్రీనివాస్, బెటాలియన్ సెకండ్ కమాండెంట్ కమల్ వీర్ యాదవ్, డిప్యూటీ కమాండెంట్ సింగర వేల్, అసిస్టెంట్ కమాండెంట్ హేమంత్ కుమార్ శర్మ, స్థానిక సర్పంచ్ కోడి కృష్ణవేణి, ఇన్స్పెక్టర్లు ఆనంద్ ప్రకాష్, మనీష్ కుమార్, సముద్రాల జితేందర్, ఎస్కె నాగుల్ మీరా, రతన్ సింగ్, సగర్మాల్ కల్ రౌనా, మణుగూరు డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ భూక్య శ్రీనివాస్, ఉపసర్పంచ్ చావా వీర రాఘవులు,పంచాయతీ కార్యదర్శి బిందు, అంగన్వాడి టీచర్ దీప్తి, బెటాలియన్ జవాన్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి తాలూకా నూతన కమిటీ ఎన్నిక

### అభినందనలు తెలిపిన ఆఫ్జల్ హాసన్

**కూసుమంచి, నవంబర్ 15(విజయంన్యూస్):** టీఎన్జీవోస్ నేలకొండపల్లి తాలూకా యూనిట్ కార్యవర్గ సమావేశం కూసుమంచి లోని రైతు వేదిక నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు ఆఫ్జల్ హసన్, మహిళా విభాగ అధ్యక్షులు జ్యోతి, ఖమ్మం టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా, వివిధ విభాగాలకు చెందిన జిల్లా నాయకులు సమక్షంలో కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన కార్యవర్గ సభ్యుల స్థానంలో నూతన కార్యవర్గా సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు నేలకొండపల్లి తాలూకా యూనిట్ నూతన అధ్యక్షులు గా నెల్లూరి లవన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ధర్మసోతు రవి, జనరల్ సెక్రెటరీ కత్తుల రవీందర్, జాయింట్ సెక్రెటరీ గుర్రాల వినోద, ట్రెజరర్ ఎండి యాసిన్ పాషా, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి మన్నన్, పబ్లిక్ సిటీ సెక్రటరీగా గుగ్గిళ్ళ వంశీకృష్ణ, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా తాళ్లూరి రవితేజలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైనా వారిని జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు ఆఫ్జల్ హసన్ అభినందించి ఘనంగా సన్మానించారు. ప్రజలకు సేవ చేయాలని, కార్యవర్గంకు నిత్యం అండగా ఉండాలని, మీ అందరికి మేము అండగా ఉంటామని హాసన్ అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షడు ఆఫ్జల్ హసన్ తో పాటు జ్యోతి,





నాగుల్ మీరాలను నేలకొండపల్లి తాలూకా యూనిట్ కార్యవర్గం ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సాగర్ రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు దారావత్ భాస్కర్, నగర అధ్యక్షులు నాగుల్ మీరా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి,వైరా యూనిట్ కార్యదర్శి స్వప్న, మల్లీశ్వరి,శ్రీ లక్ష్మి, శ్రీనివాసరావు, మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు పిరంగి శ్రీను,కరణ్ సింగ్,పురుషోత్తం రెడ్డి, బుద్ద రామకృష్ణ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హకీమ్, రజబ్ అలీ,కార్యదర్శుల పాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

- **తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచన**

**తిరుమలాయపాలెం, నవంబర్ 15(విజయంన్యూస్):** మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి పాఠశాలల ఆకస్మిక తనిఖీలు చేసి, తొలి మెట్టు కార్యక్రమ అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తిరుమలాయపాలెం మండలంలోని మహ్మదాపురం గ్రామ మండల ప్రజాపరిషత్ ఉన్నత ప్రాథమిక




పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, బీరోలు గ్రామంలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలల తనిఖీలు చేశారు. విద్యార్థులు ఎలా చదువుతున్నది, వారి నోట్ పుస్తకాలు, ఉపాధ్యాయుల బోధనా విధానాలను ఆమె పరిశీలించారు. విద్యార్థులు రాసిన పరీక్షలు, ఉపాధ్యాయులచే పత్రాలు దిద్దినది, ఎన్ని మార్కులు వేసినది పరిశీలించారు. తరగతి గదిలో కూర్చొని బోధనా విధానాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థుల మౌళిక



సామర్థ్యాల పెంపు ఉద్దేశ్యంగా తొలి మెట్టు కార్యక్రమం రూపొందించబడిందని, కార్యక్రమ విజయవంతానికి తమ వంతు కృషి చేయాలని ఆమె అన్నారు.అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా మండల విద్యాధికారి రామాచారి, ఎఫ్ఎన్ఎన్ నోడల్ అధికారిణి జ్యోతి, ఏఎంఓ రవి కుమార్ తదితరులు ఉన్నారు.





# సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల సంతాపం తెలిపిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ

**(మధిర-విజయంన్యూస్):** నాలుగు దశాబ్దాల సినిమా జీవితంలో నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా ఒక సాహసవంతమైన ప్రయాణం చేసిన సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. సూపర్ స్టార్ కృష్ణ మరణం తెలుగు వారికి మరియు చిత్ర పరిశ్రమకు తీరని లోటని, వారి కుటుంబానికి స్వాంతన కలిగించాలని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తునట్లు తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, సైదల్లిపురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, నిడమనూరు వంశీ సూర్యదేవర కోటేశ్వరరావు వుట్ల రాంబాబు. పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడులి లిషేక్ జహంగీర్ఆదిమూలం శ్రీనివాస్ అంబరుపెట రామా రావు కర్లపూడి వాసు. ఎడ్లపల్లి శ్రీనివాసరావు ఉషా భాస్కరరావు, మాజీ ఎంపీటీసీ పగిడిపల్లి వెంకటేశ్వర్లు. మైలవరపు చక్రిలి మొదలగువారు సంతాపం తెలియచేసారు

### దళిత బంధు లబ్ధిదారులకు శుభాకాంక్షలు

# తెలియజేసిన మల్లు నందిని

**బోనకల్ నవంబర్ 15 (విజయం న్యూస్):** బోనకల్ మండలం పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన డేగల వేలాద్రి గొర్రె ముచ్చు ఆనందరావు లకు స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క చొరవతో దళిత బంధు పథకం ద్వారా యూనిట్లు



మంజూరు కాగా లబ్ధిదారులకు ఖమ్మం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మంగళవారం భట్టి విక్రమార్క మల్లునందిని ని,కలిసి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసి దళిత బందు పథకం ద్వారా వారు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, చిన్నబీరల్లి గ్రామ శాఖ బాలరాజు, ఎస్ కే బడే, యువజన నాయకులు ఉమ్మినేని రమేష్, కుమార్, పిల్లి రాహుల్ ,పండు ,అవినాష్ తదితరులు పాల్గొన్నారు

# తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సండ్ర

**(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్):** హైదరాబాదు నందు ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ని సత్తుపల్లి శాసనసభ్యులు వెంకట వీరయ్య మర్యాదపూర్వకంగా



కలిసి ఇటీవల కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సందర్భంగా తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ కి అందజేశారు. అనంతరం నియోజకవర్గ పలు ప్రజా సమస్యల గురించి, నియోజకవర్గ అభివృద్ధి కొరకు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రి కేసీఆర్ తో చర్చించారు. ప్రగతి భవన్ లో జరిగిన టిఆర్ఎస్ ఎల్పీ మీటింగ్ లో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు.



## బుడిదెంపాడులో చిన్నారిని ఆశీర్వదించిన జావిద్

(రఘునాథపాలెం-విజయంన్యూస్): రఘునాథ పాలెం మండలం బుడిదెంపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కేలోత్ శివ సుజాత దంపతుల కుమారుడు హర్ధిక్ మొదటి పుట్టిన రోజు వేడుకను తన స్వగ్రామంలో మంగళ వారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ఖమ్మం నగర అధ్యక్షులు, పీసీసీ మెంబర్ మహ్మద్ జావిద్, పార్టీ నాయకులు హాజరై చిన్నారిని, వారి తల్లిదండ్రులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు దిరిషాల చిన్న వెంకటేశ్వర్లు, ఏలురీ రవికుమార్,రఘునాథ పాలెం మండల ముఖ్య నాయకులు భూక్యా బాలాజీ, కొంటెముక్కుల నాగేశ్వరరావు, కొర్ర శ్యామ్ లాల్ తది తరులు పాల్గొన్నారు

### మద్దుకూరి శ్రీహరి గోవిందరాజులు

## మహా అన్నదానం

(ఖమ్మం-విజయంన్యూస్): ప్రముఖ వ్యాపారవేత్త మద్దుకూరి శ్రీహరి గోవింద రాజులు, వారి సతీమణి గీతా సంధ్యారాణిలు, వారి కుమార్తెలు లక్ష్మీ హారిక, శ్వేతా చౌదరిలు బుధవారం ఖమ్మం నగర పరిధిలో ఉన్న రోటరీ నగర్ లో శ్రీ ధర్మశాస్త్ర



అన్నదాన సేవ ట్రస్ట్ లో వెయ్యి మంది అయ్యప్పలకు అన్నదానం నిర్వహించారు. తొలత కేరళ నంబూద్రి స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు మేకల హనుమంతరావు, పల్లం రాజు, మధు, ఆలస్యం నారాయణ, సరిపుడి సతీష్, నాగేశ్వరరావు, ఉట్ల మురళి, తదితరులు ఉన్నారు

## ఖమ్మంలో బడా దోస్త్ ఐ2 ప్రారంభం

(ఖమ్మం-విజయంన్యూస్): ఖమ్మం డీలర్ వెంకటేశ్వర ఆటో మోటార్స్ బడా దోస్త్ i2 లాంచింగ్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెడ్ ఆపరేషన్ విశ్వనాథ్, అశోక్ లేయలాండ్ టీఎస్ఎం, అంకిత్, షోరూం మేనేజర్ శ్రీనివాస్, రాజు, సీనియర్ ఎగ్జిక్యూటీవ్ గోవర్ధన్,సీనియర్ ఎగ్జిక్యూటీవ్ జాన్సీ మాట్లాడుతూ అశోక్ లేలాండ్ బడా దోస్త్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో అందుబాటులో ఉన్న 1478 సిసి ఇంజిన్‌తో శక్తిని పొందిందని అన్నారు. ఇది 40 లీటర్ల ఫ్యూయల్



ట్యాంక్ కెపాసిటీ, 5-స్పీడ్ గేర్ బాక్స్, బీఎస్ఐవీ ఉద్గార నిబంధనలకు అను గుణంగా డీజిల్ వెర్షన్‌లో లభిస్తుందని తెలిపారు. డెక్ బాడీ ఎంపికలో డే క్యాబిన్‌తో అందుబాటులో ఉందని అన్నారు. వీల్‌బేస్ మరియు జీ వి డబ్ల్యూ వరు సగా 2510ఎంఎం & 2880 కేజీ అని చెప్పారు. ఇది పవర్ స్టీరింగ్, డీం2, డిస్క్ డ్రమ్ బ్రేక్‌లు, మరిన్నివంటి విభిన్న లక్షణాలను కూడా అందిస్తుందనితెలిపారు.

# కృష్ణ కుటుంబానికి పరామర్శించిన నామా

- కృష్ణ మృతితో చిత్ర సీమలో ఒక శకం ముగిసింది.
- కృష్ణ మృతికి ఎంపీ నామ సంతాపం
- ఆయన మృతి సినీ రంగానికి తీరని లోటు
- విలక్షణ నటుడు కృష్ణ మృతికి టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళి

ఖమ్మం, నవంబర్ 15(విజయంన్యూస్): తెలుగు లెజెండరీ దిగ్గజ నటుడు సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ హఠాన్మరణం పట్ల టీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళశారం ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సంతాపం తెలిపి, విచారం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ నివాళులు అర్పించారు. కృష్ణ కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు. తన అద్భుత నటనా కౌశలతో ఉన్నతమైన, స్నేహపూర్వకమైన వ్యక్తిత్వంతో ప్రజల హృదయాలను గెలుచుకున్న లెజెండరీ సూపర్ స్టార్ పవిత్ర ఆత్మకు సద్గతులు , శాంతి కలగాలని నామ ఆకాంక్షించారు. ఆయన మృతితో చలన చిత్ర సీమలో ఒక శకం ముగిసిందన్నారు. తన విలక్షణ నటనతో ఎందరి హృదయాలలో గెలుచుకున్నారని, ఆయన మరణం సినిమా, ఎంటర్టైన్మెంట్ రంగానికి తీరని లోటన్నారు. కృష్ణ అంటే సాహసానికి మరో పేరు అన్నారు. 300 చిత్రాలకు పైగా నటించడమే కాకుండా దర్శకునిగా, నిర్మాతగా కీర్తి గడించారన్నారు. ఎన్నో ప్రయోగాత్మక చిత్రాలు, విలక్షణమైన పాత్రలే కాకుండా సాంకేతికంగా కూడా ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. సినీ పరిశ్రమకు కొత్త టెక్నాలజీని పరిచయం చేసి, తెలుగు సినిమాలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని అన్నారు. తొలి 70 ఎం.ఎం. రంగుల చిత్రం ఆయన తెచ్చినదేనని అన్నారు. సినిమాలను సాంకేతికంగా కొత్త పుంతలు తొక్కించిన నట కిరీటి కృష్ణ అన్నారు. కేవలం నటుడుగానే కాకుండా నాకు మంచి



స్నేహితుడని. నా కుటుంబానికి ఎంతో ఆప్తుడు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ అభిమాన సంఘాలు కలిగిన ఏకైక నటుడు ఆయన అన్నారు. కృష్ణ గారి కుటుంబంలో ఈ ఏడాది ముగ్గురు చనిపోవడం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలన్నారు. కృష్ణ నటించిన అల్లూరి సీతారామరాజు ఒక గొప్ప సందేశాత్మక చిత్రం అన్నారు. అందులో ఆయన నటన అత్భుతమన్నారు. భూదేవంత ఒదిగిన వినయానికి, నిలువెత్తు నిదర్శనం కృష్ణ అని కొనియాడారు. ఆయన ఘనకీర్తి తెలుగు జాతి ఉన్నంత వరకు ఆచంద్రతారార్కమై వెలుగొందుతుందని పేర్కొన్నారు. వృత్తి పట్ల ఆయనకున్న నిబద్ధత ప్రజలకు ఆదర్శమన్నారు. కేవలం వెండితెర పైనే కాదు.. ప్రేమ, మానవత్వం, ఆప్యాయత పంచడంలోనూ ఆయన సూపర్ స్టారేనని అన్నారు. ఆయన చేసిన ఎన్నో మంచి పనులు ద్వారా మన మధ్య జీవించే ఉంటారన్నారు. ఒక సినీ శక్తిగా మారి, పరిశ్రమలో సూపర్ స్టార్ గా ఎదిగిన కృష్ణ సినీ కళామతల్లి ముద్దుబిడ్డ అని, తెలుగు జాతి ఎన్నటికీ మరువలేని అమరజీవి అని అన్నారు. ఏలూరు ఎంపీగా విశిష్టమైన సేవలందించారని ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు.

# యువత భవిష్యత్తు మార్గం రేగా గెలుపుతోటే సాధ్యం

- మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని
- బూర్గంపహాడ్ మండల యువత నియోజకవర్గంలో రోల్ మోడల్ గా నిలవాలి
- మండల ప్రెసిడెంట్ గోపిరెడ్డి రమణారెడ్డి
- పినపాక అభివృద్ధి ప్రదాత ,దమ్మున్న లీడర్ రేగా కాంతరావు
- మండలం యూత్ ఇంచార్జ్ హర్ష నాయుడు



బూర్గంపహాడ్, నవంబర్ 15(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని నకిరి పేట గ్రామ పంచాయతీ లోజరిగిన మండల యూత్ కమిటీ సమావేశం లో రాజకీయాల్లో , ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువకుల కీలకపాత్ర పోషించాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి అన్నారు... టీఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని అద్యక్షతన నకిరి పేట లో జరిగిన మండల యూత్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని గోనెల నాని మాట్లాడుతూ భవిష్యత్ రోజుల్లో రాజకీయాల్లో యువకులు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పినపాక నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్దిని అందరికి తెలిసేలా గ్రామాల్లో యువత భాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలనన్నారు. ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులను కలుపుకొని రాజకీయాలు చేయాలన్నారు. టీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వస్తాయన్నారు. టీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే రేగా కాంతారావు తోనే సాధ్యమన్నారు.సందర్భంగా మండల యూత్ ఇన్చార్జ్ హర్ష నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత దమ్మున్న లీడర్ రేగా కాంతారావు అని, వచ్చే ఎన్నికల్లో కాంతరావు ని అత్యధికమైన మెజా రిటీతో గెలిపించి మంత్రి స్థానంలో నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నుకున్న నకిరి పేట గ్రామ కమిటీ లో అధ్యక్షులుగా కిలవత్ శివా , ప్రధాన కార్యదర్శిగా సీలం వెంకటేష్,ఉపాధ్యక్షులుగా బానోత్ కృష్ణ, దాసరి శ్రీనాథ్ సెక్రెటరీ గా బానోతు కిట్టు, జాయింట్ సెక్రటరీలుగా మడకం ఆనంద్, లకావత్ స్వామీలను గ్రామ యువత మొత్తం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి ,మండల యూత్ అద్యక్షులు గోనెల నాని, ప్రధాన కార్యదర్శి యడమకంటి సుధాకర రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి తోకల సతీష్ ,మండల వైస్ ప్రెసిడెంట్ లు భగవాన్ రెడ్డి,కాధర్,గ్రామ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు బోల్ల వీరన్న, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు బండారి వంశీ, మండల యువజన నాయకులు కోట రమేష్, మందా ప్రసాద్, మహేష్ , ఉపసర్పంచ్ బోళ్ళ వెంకన్న, తాటి సారయ్య,ధారవత్ మల్క,దాసరి లింగన్న మరియూ గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కెసిఆర్ ప్రభుత్వం బాకీపడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే ఇవ్వాలి

(కూసుమంచి -విజయం న్యూస్): ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో కూసుమంచి లో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ జరిగింది. ఈ సందర్భంగా కూసుమంచి మండల



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) అధ్యక్షులుగా ప్రశాంత్ కార్యదర్శి గోకినపల్లి గోపిలను మరో 12 మందిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాలేరు డివిజన్ కార్యదర్శి దర్శి మాగి రాకేష్ పాల్గొని మాట్లాడుతూ ఎన్ని తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు పేద విద్యార్థులు చదువుకుంటున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్ మెంట్ విడుదల చేయకుండా ఈ తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.తక్షణమే స్కాలర్షిప్స్ విడుదల చేయాలని అన్నారు.హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జీలు పెంచాలని అధిక ఫీజులు తీసుకుంటున్న శ్రీ చైతన్య నారాయణ ఇతర ప్రైవేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలని కానీ ఇవన్నీ ఏమీ పట్టించుకోకుండా ఈ సమస్యలలో కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వివరించిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రం కనపడుతుంది మరొక పక్క బంగారు తెలంగాణ అంటూ ఆత్మహత్య తెలంగాణ లాగా మార్చిన పరిస్థితి కేసీఆర్ ప్రభుత్వం వివరించిన పరిస్థితి కనపడతా ఉంది. తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని పెరిగిన విద్యార్థుల సంఖ్య కనుకూలంగా గదులను ఏర్పాటు చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రూ.33.50 కోట్లను తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ ఉపాధ్యక్షులుగా గ్రేస్మన్ సహాయ కార్యదర్శులు గోపి ముఖేష్. దున్నపోతుల గణేష్, విజయ్, రమా,జ్యోతి మరో 12 మందిఎన్నుకోవడం జరిగింది.



# నిరుపేద విద్యార్థినికి మణుగూరు పోలీసుల చేయూత..

**మణుగూరు నవంబరు15,(విజయం న్యూస్):** మణుగూరు పట్టణానికి చెందిన మొహ్మద్ . సమీరా D/o ఆయుబ్ అలీ, 17 సంవత్సరాల విద్యార్థినికి త్రిబుల్ ఐటీఐ లో శ్రీకాకుళంలో సీటు రాగా చదువుకోవడానికి ఆర్థిక స్తోమత సరిపోక మణుగూరు సిఐ ముత్యం రమేష్ ని సంప్రదించగా అయన చలించి వెంటనే ఆపన్న హస్తం అందిస్తూ మణుగూరు లోని దాతల సహాయంతో 67,000.రూ జమచేసి విద్యార్థినికి వాళ్ల తల్లిదండ్రుల సమక్షంలో గౌరవ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్, మణుగూరు రాఘవేంద్రరావు చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించగా విద్యార్థిని రేపటి ప్రయాణానికి సిద్ధమైంది. ఆమె తల్లిదండ్రులు వెంటనే స్పందించిన పోలీసులకి దాతలకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ సిహెచ్ శ్రీనివాస్, మణుగూరు ఎస్సై ఇమ్మడి రాజకుమార్ లు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్ల వితరణ

- ఎన్ఆర్ఐ డిస్ట్రిక్ట్ పౌండేషన్ ఆధ్వర్యంలో...

**బూర్గంపహాడ్, నవంబర్ 15(విజయం న్యూస్):** ఎన్ఆర్ఐ డిస్ట్రిక్ట్ పౌండేషన్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలంలోని నాగినేని ప్రోలు జడ్పీఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కు 90 భోజన ప్లేట్లను ఉమ్మడి ఖమ్మం జిల్లా డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ పౌండేషన్ వారు మంగళవారం పాఠశాలలో అందించటం జరిగినది. నాగినేని ప్రోలు పాఠశాల నందు మంగళవారం నిర్వహించిన కార్యక్రమం లో ఎన్ఆర్ఐ పౌండషన్ భద్రాద్రి జిల్లా ప్రతినిధి శ్రీనివాసరెడ్డి పాల్గొని విద్యార్థులకు భోజన ప్లేట్లను అందించిన తరువాత పౌండషన్ తరుపున శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేద




విద్యార్థులకు సాయం చేసే సదుద్దేశ్యంతోనే అమెరికాలో ఉన్న బయ్యన్న వారి మనువడు యువన్ సూర్య వంశీ పుట్టినరోజు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు ఈ భోజన ప్లేట్లను ఇవ్వటం జరిగిందని విదేశాల్లో వున్నా మాతృభూమికి అందునా పేదలకు సేవ చేయాలన్న సంకల్పం తో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు, కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఎన్ఆర్ఐ పౌండషన్ సేవలను కొనియాడారు, ఉపాధ్యాయులు యనమదల వేణుగోపాల్,విజయబాబు, బాలకృష్ణ, వెంకట్, ఉపాధ్యాయినీలు విద్యార్థులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

# కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రారంభం

## ఎమ్మెల్యే వనమా నాయకత్వంలో అంబరాన్నంటిన సంబరాలు

- ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే వనమా చిత్రపటానికి ప్రేమాభిషేకం చేసిన కొత్తగూడెం నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 15 (విజయం న్యూస్):** కొత్తగూడెం మెడికల్ కాలేజీ MBBS మొదటి సంవత్సర తరగతులు ప్రారంభమైన సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేసిన కొత్తగూడెం నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మంగళవారం ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా మార్చ్యుల్ పద్ధతిలో కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే వనమా నాయకత్వంలో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే వనమా చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేశారు.

ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కోత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపిపిలు శ్రీమతి బుక్య సోనా, శ్రీమతి బాదావత్ శాంతి, నాయకులు కాసుల వెంకట్, MA రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ శ్రీ మహిపతి




రామలింగం, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, దిశా కమిటీ సభ్యులు పరంజ్యోతి రావు, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, రుకుమెందర బండారి, పరమేష్ యాదవ్, వేముల ప్రసాద్, పల్లపు లక్ష్మణ్, కో ఆప్షన్ సభ్యులు కనుకుంట్ల పార్వతి, జక్కుల సుందర్, ఆరిఫ్ ఖాన్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు ఉమర్,డైరెక్టర్లు కాల్వ ప్రకాష్, శేషాద్రి వినోద్, 22వ వార్డు యాకూబ్, జాని, దాసరి నాగేశ్వరరావు, కయిమ్ మరియు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి రేగాతోనే సాధ్యం

- యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ.


**అశ్వాపురం నవంబర్ 15, (విజయం న్యూస్):** ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు, మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్, నియోజకవర్గ యువజన అధ్యక్షులు, మండల యూత్ ఇంచార్జి మట్టపల్లి సాగర్ యాదవ్ , మండల యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ, ఆధ్వర్యంలో మండలంలోని నెల్లిపాక గ్రామంలో నూతన యూత్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గద్దల రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మొదటి బాగాన ఉంచి, వేరే ఏ రాష్ట్రంలో లేనటువంటి అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకోసం ప్రవేశ పెడుతున్నారని, స్థానిక శాసన సభ్యులు రేగా కాంతారావు నియోజకవర్గ వ్యాప్తంగా చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, మండలంలోని చిరకాల సమస్యగా ఉన్న రోడ్లను మంజూరు చేసి మండలానికి అత్యదిక నిధులు కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ,యువత రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి ప్రదాత రేగాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నూతన యువజన కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. నెల్లిపాక గ్రామ పంచాయతీ యూత్ కమిటీ అధ్యక్షులు, దాసరి నరసింహారావు, ఉపాధ్యక్షులు జెట్టి నాగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి, పర్శబోయినా నాగరాజు ను నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో నెల్లిపాక గ్రామ సర్పంచ్ గొరుముచ్చు వెంకటరమణ,మైనారిటీ అధ్యక్షులు షేక్



నయీమ్, నెల్లిపాక గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి నరసింహారావు, గ్రామస్తులు గాదె వెంకటేశ్వర్లు, పిట్టా రమేష్, లోకమల్ల నరసింహారావు,ఏకాంబరం యువజన నాయకులు నజీర్ షోను, జూపల్లి కిరణ్, జెన్నీ రాజశేఖర్, కన్నెబోయినా వెంకటేశ్వర్లు, డేవిడ్, సంపత్, మర్రి రాంబాబు, మంద రాంబాబు, మడిపల్లి రమేష్, మల్లె సంపత్, రాజేష్,, చరణ్, భాస్కర్, సంసోన్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ సంకల్ప దీక్ష మద్దతు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుపులేటి వీరబాబు

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 15 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మంగళవారం సూపర్ బజార్ నందు రైల్వే స్టేషన్ దగ్గర తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగ సంకల్ప దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దివ్యాంగులకు రావాల్సిన కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించారు వారికి కల్పించిన ప్రత్యేక చట్టాన్ని








అమలు చేయడం లేదని అన్నారు.రాబోయే రోజుల్లో దివ్యాంగులు చేసే పోరాటంలో అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని నిలదిస్తామని పేర్కొన్నారు. అలాగే ఈ విషయాన్ని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దృష్టికి శ్రీమతి రేణుక చౌదరి దృష్టికి జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య దృష్టికి తీసుకెళ్తామన్నారు. దివ్యాంగుల సమస్యను పరిష్కరించకపోతే కేసీఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.



## ప్రజా సంఘంల ఆధ్వర్యంలో
# నిరసన సవరణ ప్రతులు దగ్ధం

ఏన్కూర్ ,నవంబర్ 15 (విజయం న్యూస్): అటవీ రక్షణ చట్టం సవరణ నిలుపుదల చేయాలని కోరుతూ మంగళవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి సవరణ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం అడవులపై గిరిజనులకు హక్కు ఉందని హక్కును హరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. అటవీ రక్షణ చట్టం సవరణ పార్లమెంటులో ఆమోదిస్తే పోడు భూములకు హక్కు పొందడం కూడా సాధ్యం కాదని గిరిజన పేదలకు నష్టం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బాలాజీ, దొంతబోయిన నాగేశ్వరరావు, లెనిన్ , ఆర్ ఎం రామయ్య, ఇంజం వేణు, గంగరాజు, మల్లయ్య, రమేష్, దూలయ్య తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ మాతృమూర్తికి
# నివాళ్ళు అర్పించిన కాంగ్రెస్ నేతలు

(నేలకొండపల్లి-విజయం న్యూస్): పాలేరు నియోజకవర్గ మండల కేంద్రంలో నేలకొండపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ రాయపూడి నవీన్ మాతృమూర్తి అయిన రాయపూడి అనసూర్య దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,పాలేరు నియోజక వర్గ బీసీ సెల్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన



కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,నేలకొండపల్లి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టకోల నాగేశ్వరరావు,నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్న నాయక్,పాలేరు నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు సురేపల్లి రవి, నేలకొండపల్లి మండల మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పొట్టపింజర రవి,నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలడుగు అప్పారావు,బండి రామారావు,నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు పగిడికత్తుల సుదర్శన్,లంజపల్లి వీర బాబు, పాల్తియ రాజ,ఇస్లావతు వీరు,దనావతు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవమానిని ఘనంగా
# సన్మానించిన గ్రామస్థులు

అశ్వాపురం నవంబర్ 15 (విజయం న్యూస్): అశ్వాపురం మండల పరిధిలో గల మల్లెలమడుగు గ్రామానికి చెందిన తాళ్లూరు దేవమని ఈనెల 13వ తేదీన ఢిల్లీలో అంబేద్కర్ నేషనల్



సందర్భంగా తన స్వగ్రామానికి తిరిగి వచ్చిన వేళా విశేషముతో సొంత గ్రామంలో గ్రామస్తులు ఆమెకు కనివిని ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలికారు. ఆమెను శాలువాలతో పూల మాలలతో ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను ఎంత ఎత్తుకు ఎదిగిన ఉన్న ఊరిని మర్చిపోలేని మరియు ఈ ఊరి గ్రామ ప్రజల అభిమానులు నాకు ఎల్లవేళలా ఉంటాయని వెల్లడించారు .సన్మాన కార్యక్రమానికి పలువురు హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోడి కృష్ణవేణి ,ఉపసర్పంచ్ చావారాగవులు, మరియు మంగళగిరి రామకృష్ణ ,మంగళగిరి రాజేష్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం మండల వాసి డాక్టరేట్ తీసుకున్న 'పదిరావురి'శ్రీనివాస్ చారి

## ఘనంగా సన్మానించిన ఎంపిపీ ముత్తినేని సుజాత.

అశ్వాపురం నవంబర్ 15 (విజయం న్యూస్): మొండికుంట నివాసి అయిన పది రావూరి శ్రీనివాసచారి ఇటీవల తను నమ్ముకున్న వాస్తు రంగంలో అంచలంచెలుగా ఎదుగుతూ అమెరికన్ యూనివర్సిటీ నుండి థాయిలాండ్ దేశంలో అక్కడి గవర్నర్ చేతుల మీదుగా" డాక్టర్ రేట్" తీసుకున్న శుభ సందర్భంగా అతను ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా మన అశ్వాపురం మండల వాసి మొండికుంట గ్రామానికి చెందిన శ్రీనివాస్ చారికి ఈ పదవి దాకడం ఎంతో ఆనందం వ్యక్తం చేసిన మండల ప్రజలు ,మరియు ప్రజాప్రతినిధులు ,మరియు పత్రిక మిత్రులు.

ఈరోజు ఉమ్మడి ఖమ్మం జిల్లా అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత శ్రీనివాస చారిని ఘనంగా సన్మానించి డాక్టరేట్ తీసుకున్నందుకు



అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మొండికుంట ప్రజలు, మండల కోఆప్షన్ అధ్యక్షులు ఖదీర్ , నరేష్ ,బీఆర్ఎస్ నాయకులు ముత్తినేని వాసు,బేజంకి రవి నరేష్ శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలకు సోలార్ స్ట్రీట్ లైట్లు, పారల, గడపారులు
# పంపిణీ చేసిన డిఎస్పి, సిఆర్పిఎఫ్ బలగాలు




అశ్వాపురం, నవంబర్ 15, (విజయం న్యూస్): అశ్వాపురం మండలం లోని మల్లెల మడుగు గ్రామపంచాయతీ వలస ఆదివాసి గ్రామమైన చింతకుంట గిరిజనులకు సీఆర్పీఎఫ్ బెటాలియన్, తెలంగాణ స్టేట్ పోలీస్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ఆదివారం సోలార్ విద్యుత్ వీధి దీపాలు, పారలు, గడ్డపారలను ,మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు, మల్లెల మడుగు సర్పంచ్ కోడి కృష్ణవేణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాఘవేంద్రరావు మాట్లాడుతూ విద్యుత్ సౌకర్యం లేని చింతగట్టు గిరిజన గ్రామంలో రాత్రి పూట గ్రామం మొత్తం కాంతివంతంగా ఉండేందుకు సోలార్ విద్యుత్ వీధి దీపాలను అందజేయడం జరిగింది అన్నారు. పోలీసులు చేస్తున్న సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ సంఘవిద్రోహశక్తుల సమాచారం తెలియజేయాలన్నారు. ఆదివాసీలకు వారికి క్వావలసిన ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా గడ్డపారలు పారలు అలాగే వారి కాలనీలో సోలార్ లైట్స్ నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ సిహెచ్ శ్రీనివాస్, సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెడ్ హేమంత్ కుమార్ శర్మ, ప్రశాంత్ దేవ్, కమాండల్ వీర్ యాదవ్, ఎస్ ఐ లు సముద్రాల జితేందర్, నాగుల్ మీరా బిఆర్ఎస్ నాయకులు కోడి అమరేందర్ యాదవ్, ఎస్కే నయూమ్, బిందు, దీప్తి సీఆర్పీఎఫ్ బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన సంభాని

(నేలకొండపల్లి-విజయంన్యూస్): పాలేరు నియోజకవర్గం నేలకొండ పల్లిలో లికాంగ్రెస్ సర్పంచ్ రాయపూడి నవీన్ మాతృమూర్తి రాయపూడి అన్నపూర్ణ ఇటీవల మరణించగా, ఆ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ వారి స్వగృహం నందు దశ దినకర్మ లో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం వారి కుమారుడు సర్పంచ్ నవీన్ , కుటుంబసభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని నింపి సంతాపం తెలిపేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొద్దు బొందయ్య, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, మైనార్టీ సెల్ నాయకులు షేక్ హుస్సేన్ షేక్.కరీం, మండల నాయకులు దోసపాటి శేఖర్, మాజీ సర్పంచ్ తేజావత్ శివాజీ, మాజీ ఎంపీటీసీ మద్దెల రామకృష్ణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఖాజామియా, బీసీ సెల్ మండల అధ్యక్షులు



వెంకటేశ్వర్లు, కందుల గురునాధం, గురవయ్య, సమ్మయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

అశ్వాపురం, నవంబర్ 15, (విజయం న్యూస్): అశ్వాపురం మండల కేంద్రంలోని జగజీవన్ రామ్ (ఎస్ సి) కాలనీ లో మంగళవారం ఇసంపల్లి సందీప్ కు రూ 32.000 గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జడ్పీటిసి సూది రెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, యూత్ ప్రెసిడెంట్ గద్దల రామకృష్ణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ నయూమ్, జూపల్లి కిరణ్ సుంచు రామ్మూర్తి, ఇసంపల్లి కృష్ణ, మడిపల్లి రమేష్ , మర్రి రాంబాబు, కాల్వ సంసోను, మేకల భాస్కర్, ఇసంపల్లి పున్నారావు, గోపి గాంధీ, ఇసంపల్లి సురేష్, నరసింహారావు, బిఆర్ఎస్ అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

